టీవర్క్స్ కొత్త సీఈవో ఆనంద్ రాజగోపాలన్

- టీ ఫైబర్ డైరెక్టర్‌గా కాసుల ఆనంద్

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): టీవర్క్స్ కొత్త సీఈవోగా అనంద్ రాజగోపాలన్‌ను ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు టీ వర్క్స్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సుజయ్ కారంపూరి పనిచేస్తున్నారు. సుజయ్ టీఫైబర్ డైరెక్టర్‌గానూ కొనసాగుతున్నారు. కొత్త ప్రభుత్వం ఆయన్ను రెండు పదవుల్లోంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం టీవర్క్స్‌లో డైరెక్టర్ ఆపరేషన్స్‌గా పని చేస్తున్న ఆనంద్ రాజగోపాలన్‌ను టీవర్క్స్ సీఈవోగా, టీఫైబర్ డైరెక్టర్‌గా కాసుల ఆనంద్‌ను నియమిస్తూ శుక్రవారం ఆదేశాలిచ్చింది. వరంగల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఆనంద్ రాజగోపాలన్.. ఒరాకిల్ (ఇండియా)లో అప్లికేషన్స్ డెవలపర్‌గా పనిచేశారు. ది లక్ష్య ఫౌండేషన్‌ను స్థాపించి కొత్త ఆవిష్కరణలు చేసేందుకు ఇంక్యుబేటర్, మేకర్స్ స్పేస్‌ని ఏర్పాటు చేశారు. వివిధ ప్రాజెక్టులను ఈ సంస్థ ద్వారా చేపట్టారు. 2016 నుంచి టీవర్క్స్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. అటు.. ఎలక్ట్రానిక్స్ అండ్ డిజిటల్ వింగ్ ముఖ్య అధికారిగా ఎస్కే శర్మను నియమిస్తూ ఆదేశాలు జారీచేసింది.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూ సే) విభాగము
జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం, వరంగల్
ఫారం-VII
(మాడుము సబ్ రూల్-1 రూల్-25, సెక్షన్-19 (1) చట్టం 30/2013)
కలెక్టర్ ఫైల్ నెం. జి/781/2023 తేది: 11-12-2023
ఆర్.డి.ఓ. ఫైల్ నెం.బి/861/2023 తేది: -10-2023
రాజపత్రము నెం. 40/వరంగల్/2023 తేది: 11-12-2023
రూడీ ప్రకటన
వరంగల్ జిల్లాలోని వరంగల్ మండలం గిర్మాజిపేట మరియు రామన్నపేట గ్రామ శివారులోని విస్తీర్ణం 103.289 చదరపు గజాలు భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా ఆర్.ఓ.బి. ఇందుకు ప్రత్యామ్నాయంగా LC No. 62/T వద్ద బట్టల బజార్ వరంగల్ టౌన్ పరిధి రైల్వే వద్ద కి.మీ. 376/2-4 భూమి మరియు నిర్మాణాల ద్వారా సేవా రహదారిని ఉత్పత్తి కొరకు అవసరమున్నదని తెలంగాణా ప్రభుత్వము/ జిల్లా కలెక్టర్ వరంగల్ గారు భావిస్తున్నారు. కావున ఇట్టి రూడి ప్రకటన జారీచేయనైనది.
అందువల్ల పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కోసం భూమి గిర్మాజిపేట మరియు రామన్నపేట గ్రామం, వరంగల్ మండలం, వరంగల్ జిల్లా 103.289 చదరపు గజాలు ఎక్కువ లేదా తక్కువ స్టాండర్డ్ కొలత గల భూమి అవసరమయి ఉన్నదని భావించి ఇట్టి రూడి ప్రకటన చేయబడుతుంది.
షెడ్యూల్
గ్రా. గిర్మాజిపేట మం. వరంగల్ జిల్లా: వరంగల్

క్ర.సం.	సర్వే నం./ ఇ.నెం.	పట్టా/ ఈనాం	భూమి రకం	సబ్ డివిజన్ విస్తీర్ణము (చదరపు గజాలలో)	కాస్తుదారులు/ అనుభవదారుల పేర్లు	కట్టడములు బోర్లు, బావులు, పైపులైన్, చెట్లు, ఇతరములు
1	12-1-12	పట్టా	ఆబాది	8.396	చెరుకు రాజేందర్ తండ్రి వీరయ్య	ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్)
2	12-1-19	పట్టా	ఆబాది	10.259	గౌరెశెట్టి సుశీల భర్త పాపయ్య లింగం	ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్)
3	12-1-14	పట్టా	ఆబాది	9.795	అగ్గని సరోజన భర్త చంద్రయ్య	ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్ & థర్డ్ ఫ్లోర్ (1) రేకుల షెడ్డు)
4	12-1-27	పట్టా	ఆబాది	14.280	వెలిశాల శంకర్ తండ్రి జోగయ్య లింగం	ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్)
5	12-1-47	పట్టా	ఆబాది	18.214	గుండా ఆత్మ లింగం	2 షట్టర్లు
6	12-1-48	పట్టా	ఆబాది	7.7	గుండా రాజమణి	-
7	12-1-49	పట్టా	ఆబాది	11.099	గట్టు దేవి	ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ & సెకండ్ ఫ్లోర్)
8	12-1-50	పట్టా	ఆబాది	2.451	గుండా రాజేశ్వర్ రావు తండ్రి రాజ శేఖరం	-
	పూర్తి విస్తీర్ణం			82.194		

గ్రా. రామన్నపేట మం. వరంగల్ జిల్లా: వరంగల్

1	12-6-85	పట్టా	ఆబాది	21.095	గుండా చెంద్రశేఖర్ గుండా విజయ భర్త కీ.శే. అనంతరాములు	
	పూర్తి విస్తీర్ణం			21.095		

ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (నెం. 30/2013)లో సెక్షన్-15 అనుసరించి భూసేకరణ పై ఆసక్తిగల వ్యక్తులు దాకలు చేసిన అభ్యంతరములు/ ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారీ చేయడమైనది మరియు చట్టం నం. 30/2013లోని U/s 15 అందించిన ప్రకారం ఆసక్తిగల వ్యక్తుల అభ్యంతరాలను విన్న తర్వాత మరియు తగిన విచారణ తర్వాత ఈ ప్రకటన చేయబడింది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య NIL.
భూసేకరణ చేపట్టబడిన భూమిలో బొగ్గు, ఇనుము, సున్నపు రాయి మరియు ఖనిజములు, ఇట్టి భూములలో లేదా కొంత భాగము లభ్యమైనచో ఆ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును. లేని యెడల స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్ వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ గారి కార్యాలయములో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు భూసేకరణకు సంబంధించిన భూముల ప్లానును కార్యాలయము పని చేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.
సం/- భూసేకరణ అధికారి & రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ సం/- అదనపు కలెక్టర్, వరంగల్ సం/-జిల్లా కలెక్టర్ వరంగల్
DIPR No. 758/LA-PP/ADVT/Pub/2023-24

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్‌గారి కార్యాలయం, వరంగల్.
రెవెన్యూ (భూ.సే.) విభాగం
కలెక్టర్ ఫైల్ నెం. జి/690/2023 తేది: 09-12-2023
ఆర్.డి.ఒ ఫైల్ నెం. A/194/2023 తేది: 11-09-2023
రాజపత్రం నెం. 41/2023 తేది: 11-12-2023
ఫారం - VII
(చూడుము సబ్ రూల్ -1 రూల్ -25, సెక్షన్ -19(1) చట్టం-30/2013)
రూడీ ప్రకటన
వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్, నెక్కొండ మండలం, నెక్కొండ గ్రామ పరిధిలో ఈ దిగువ షెడ్యూలునందు చూపబడిన భూమి విస్తీర్ణం (0.16) గుంటల భూమి సర్వే నెం. 114/ఇ, 115/ఆ/1 మరియు 116/ఆ లో ప్రజాప్రయోజనం నిమిత్తం అనగా థర్డ్ లైన్ మరియు ఎలక్ట్రిఫికేషన్ రైల్వే ట్రాక్ నిర్మాణం త్రవ్వకం నిమిత్తం ఈ దిగువ చూపిన పట్టాభూములు అవసరమై ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, వరంగల్‌గారు భావిస్తున్నారు. కావున ఇట్టి రూడీ ప్రకటన జారీచేయనైనది.
అందువల్ల, పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం భూమి నెక్కొండ గ్రామం, నెక్కొండ మండలం, నర్సంపేట డివిజన్, వరంగల్ జిల్లా ఎ. 0.16 గుం. ఎక్కువ లేదా తక్కువ స్టాండర్డ్ కొలతగల భూమి అవసరమై ఉన్నదని భావించి, ఇట్టి రూడీ ప్రకటన చేయబడుతుంది.
షెడ్యూల్
గ్రామం: నెక్కొండ మండలం: నెక్కొండ జిల్లా: వరంగల్

క్ర. సం.	సర్వే నెం.	భూమి రకం (మెట్ట/ తరి)	భూమి విధం (పట్టా/ ప్రభుత్వ/ ఇనాం)	భూ సేకరణ చేయు విస్తీర్ణం	పట్టాదారు మరియు అనుభవదారు పేరు	కట్టడాలు/ చెట్లు/ బావులు	రిమార్క్స్
1	2	3	4	5	6	7	8
1	114/ఇ	మెట్ట	పట్టా	Ac. 0.09 1/2 Gts. equal to1149 Sq. Yards	పట్టాదారు వల్లా శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: రాంరెడ్డి అనుభవదారు వల్లా గోదాం ప్రస్తుతము మోఖపై ఉన్నవారు వల్లా శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: రాంరెడ్డి	కాంపౌండ్ వాల్	-
2	115/అ/1	మెట్ట	పట్టా	Ac. 0.05 1/2 Gts. equal to 666 Sq. Yards	పట్టాదారు వల్లా శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: రాంరెడ్డి అనుభవదారు వల్లా గోదాం ప్రస్తుతము మోఖపై ఉన్నవారు వల్లా శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: రాంరెడ్డి	కాంపౌండ్ వాల్	-
3	116/ఆ	మెట్ట	పట్టా	0.01 1/2 equal to 121 Sq. Yards	పట్టాదారు అనుమాండ్ల సరిత, భర్త: వేణుగోపాల్ అనుభవదారు వల్లా గోదాం ప్రస్తుతము మోఖపై ఉన్నవారు వల్లా శ్రీనివాస్ రెడ్డి, తండ్రి: రాంరెడ్డి	కాంపౌండ్ వాల్	-
			మొత్తం	Ac. 0.16 Gts. equal to 1936 Sq. Yards		-	-

ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) భూసేకరణలో సముచిత పరిహారం మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం, 2013 (నెం. 30/2013)లో సెక్షన్-15 అనుసరించి భూసేకరణపై ఆసక్తిగల వ్యక్తులు దాఖలు చేసిన అభ్యంతరములు/ఆక్షేపణలు విచారించిన మీదట ఈ ప్రకటన జారీచేయడమైనది మరియు చట్టం నెం. 30/2013లోని U/s 15 అందించిన ప్రకారం ఆసక్తిగల వ్యక్తుల అభ్యంతరాలను విన్న తరువాత మరియు తగిన విచారణ తరువాత ఈ ప్రకటన చేయబడినది. భూసేకరణ కారణంగా పునరావాసం పొందే అవకాశం ఉన్న కుటుంబాల సంఖ్య NIL.
భూసేకరణ చేపట్టబడిన భూమిలో బొగ్గు, ఇనుము, సున్నపురాయి మరియు ఖనిజాలు ఇట్టి భూములలో లేదా కొంత భాగం లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణానికి ఉపయోగమున్న పక్షంలో వాటిని స్వీకరించబడును. లేనియెడల స్వీకరించబడవు.
పైన చూపిన భూసేకరణ చేయు భూమి యొక్క ప్లాన్ మరియు వివరాలు జిల్లా కలెక్టర్, వరంగల్ మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, నర్సంపేటగారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు భూసేకరణకు సంబంధించిన భూముల ప్లాన్‌ను కార్యాలయం పనిచేయు దినములలో తనిఖీ చేసుకోవచ్చును.
సం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, నర్సంపేట. సం/- అదనపు కలెక్టర్, వరంగల్ (రెవెన్యూ). సం/- జిల్లా కలెక్టర్, వరంగల్.
DIPR R.O. No. 755/LA-PP/ADVT/PUB/2023-24

ఆటో యూనియన్ల పోరుబాట

నేటి నుంచి బీఎంఎస్ వినతిపత్రాల ఉద్యమం

- 19న తెలంగాణ మోటర్స్ డ్రైవర్స్ యూనియన్ రౌండ్‌టేబుల్
- నాడు చంద్రబాబు హైదరాబాద్‌లోకి ఆటోలను రానీయలేదు
- నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఆటో వృత్తినే లేకుండా చేస్తున్నారు
- బీఎంఎస్ ఆటో, ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ నేత రవిశంకర్ ఆగ్రహం

నాచారంలో నిరసన తెలుపుతున్న తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్ ట్రేడ్ యూనియన్ నాయకులు

హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలులోకి వచ్చిన నేపథ్యంలో వీధినపడ్డ ఆటో డ్రైవర్లకు ఉపాధి చూపించాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్లు పోరుబాట పడుతున్నాయి. ఇప్పటికే పలు సంఘాలు వివిధ కార్యక్రమాలకు వేర్వేరుగా పిలుపునిచ్చాయి. ఈ నెల 16 నుంచి 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లు, తహసిల్దార్లు, బస్ డిపో మేనేజర్లకు వినతిపత్రాలు అందజేయాలని బీఎంఎస్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ పిలుపునిచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించకపోతే ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించింది. మరోవైపు ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్టు తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ తెలిపింది. ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని శ్రమశక్తి భవన్‌లో బీఎంఎస్ ఆటో అండ్ ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రవిశంకర్ మీడియాతో మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆటో డ్రైవర్ల ఉపాధిపై పిడుగుపాటుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు హైదరాబాద్ నగరంలోకి ఆటోలను రానియ్యకుండా డ్రైవర్లను వేధించారనీ, నేడు సీఎం రేవంత్‌రెడ్డి ఆటో డ్రైవర్ల భవిష్యత్‌నే కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల బతుకులకు ప్రభుత్వం భరోసా చూపకపోతే భవిష్యత్ కార్యాచరణ ఉధృతంగా ఉంటుందని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న కాంగ్రెస్.. రోజూ వెయ్యి సంపాదించే ఆటో డ్రైవర్ల ఉపాధికి గండి కొట్టిందని విమర్శించారు. పార్టీలు, జెండాలు, విభేదాలు పక్కనపెట్టి ఆటో సంఘాలన్నీ ఏకం కావాలని గ్రేటర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రేటర్ ప్రధాన కార్యదర్శి కిషన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల బతుకు నాశనం: వేముల మారయ్య

కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది ఆటో డ్రైవర్ల బతుకు నాశనమైందని తెలంగాణ ఆటో మోటర్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల మారయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఉపాధి చూపించాలని కోరుతూ శుక్రవారం నాచారంలోని ఆటో అడ్డా వద్ద యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేముల మారయ్య మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సమస్యలపై చర్చించేందుకు ఈ నెల 19న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అన్ని యూనియన్లతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మేధావులు ఆటో డ్రైవర్ల సమస్యలపై స్పందించి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్‌లో ఒక్కో అడ్డా మీద వందకుపైగా ఆటోలు ఉండేవని ఇప్పుడు 20 ఆటోలు ఉండటమే గగనంగా మారిందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే ఆటో సంఘాలతో చర్చలు జరిపి ఉపాధి చూపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డీ శ్రీనివాస్, పాండునాయక్, శాతం రమేశ్, చిన్నంబాల నరసింహ, హైమద్‌బాయ్, నిరంజన్, రాజు మార్, అనీఫ్, అశోక్, ఎల్ రవి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ పట్టించుకోలేదు

ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి ఆటో సమస్యలపై వినతిపత్రం ఇస్తే రెండు సెకన్లు కూడా చూడలేదు. సమస్య చెప్పడానికి ప్రయత్నిస్తే పట్టించుకోలేదు. నేను వినతిపత్రం అందించినట్టు నాకు సందేశం కూడా రాలేదు. ఆటో డ్రైవర్ల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై పునరాలోచన చేయాలి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆటోల సేవలను వినియోగించి వారికి ఉపాధి కల్పించాలి. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం. ఆటో డ్రైవర్లను వేధించిన చంద్రబాబు విధానాలను రేవంత్ అనుసరిస్తున్నారు.

–మహ్మద్ హబీబ్, ఆటో డ్రైవర్

'యూట్యూబ్ చందుగాడు' అరెస్ట్

యూట్యూబర్ చంద్రశేఖర్

మణికొండ, డిసెంబర్ 15: ప్రేమ, పెండ్లి పేరిట యువతిని మోసం చేసిన ప్రముఖ యూట్యూబర్‌ను హైదరాబాద్‌లోని నార్సింగి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. 'యూట్యూబ్ చందుగాడు' పేరుతో ఫేమస్ అయిన చంద్రశేఖర్ సాయికిరణ్ తన ఫేమ్‌ను ఉపయోగించుకొని నార్సింగికి చెందిన ఓ యువతితో ప్రేమ వ్యవహారం నడిపించాడు. 2021 ఏప్రిల్ 25న చంద్రశేఖర్ తన పుట్టిన రోజు వేడుకలకు యువతిని ఆహ్వానించి, పెండ్లి చేసుకుంటానని నమ్మించి, లైంగికదాడి చేశాడని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిందితుడితో పాటు అతని తల్లిదండ్రులు, మరో ఇద్దరిపై పలు సెక్షన్ల కింద పోలీసులకు కేసు నమోదు చేసి, చంద్రశేఖర్‌ను రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఏపీ ఎమ్మెల్సీ మృతి

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): పశ్చిమ గోదావరి జిల్లా ఉండి మండలం చెరుకువాడలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏపీ పీడీఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మృతి చెందారు. రెండు కార్లు ఢీకొన్న ఘటనలో సాబ్జీ తీవ్రంగా గాయపడగా, దవాఖానకు తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. భీమవరం నుంచి ఏలూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ రవిప్రకాశ్ భీమవరం దవాఖానకు వెళ్లి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. తూర్పు-పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గం పీడీఎఫ్ ఎమ్మెల్సీగా షేక్ సాబ్జీ గెలుపొందారు. ఆయన మృతిపై సీఎం జగన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సాబ్జీ మృతికి టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి సంతాపం ప్రకటించారు.

బీసీలకు 2 లక్షల కోట్లు కేటాయించాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ నేత ఆర్ కృష్ణయ్య

శుక్రవారం ఢిల్లీలో జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆర్ కృష్ణయ్య

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి రూ.2 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఢిల్లీలో శుక్రవారం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాంకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ 45.50 లక్షల కోట్లు ఉంటే 56 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం రూ.2 వేల కోట్లే కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు కల్పించాలని కోరారు. వృత్తిదారులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, డాక్టర్ మారేశ్, మహేందర్, కర్రి వేణుమాధవ్, నీలా వెంకటేశ్, అనంతయ్య, అంగిరేకుల వరప్రసాద్, సాగర్, వేముల రామకృష్ణ, పృథ్వీగౌడ్, డాక్టర్ పద్మలత, కృష్ణమూర్తి, ఉదయ్‌నేత, రవీందర్, శివ, కిరణ్ భాషయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులపై 114 కేసులు

- హైకోర్టుకు నివేదించిన రిజిస్ట్రీ
- సత్వర విచారణకు ధర్మాసనం ఆదేశం

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్యేలు, ఎంపీలు నిందితులుగా ఉన్న కేసుల సత్వర విచారణకు చర్యలు తీసుకోవాలని సంబంధిత కోర్టులను హైకోర్టు ఆదేశించింది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సీబీఐ కోర్టులో 20 కేసులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టీ వినోద్‌కుమార్‌తో కూడిన ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం ఈ ఆదేశాలను జారీచేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై 115 కేసులు పెండింగ్‌లో ఉన్నట్టు హైకోర్టు రిజిస్ట్రీ తరపు న్యాయవాది తెలిపారు. వాటిలో 20 కేసులు సీబీఐ కోర్టులో డిశ్చార్జి పిటిషన్ల దశలో ఉన్నాయని, మరో 48 కేసుల్లో సమన్లు అందలేదని, ఇంకో 10 కేసులు హైకోర్టులోనే పెండింగ్‌లో ఉన్నాయని, మరో 15 కేసుల్లో విచారణ జరుగుతున్నదని విచారించారు. దీంతో సీబీఐ కోర్టులోని 20 కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లను 2 నెలల్లోగా పరిష్కరించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. సమన్లు అందని 48 కేసుల్లో 2 వారాల్లోగా సమన్లు జారీ చేయాలని పేర్కొన్నది. 10 కేసుల్లోని స్టే తొలగింపు పిటిషన్లను కూడా సత్వరమే పరిష్కరించాలని తెలిపింది. ఈ ఆదేశాల అమలు తీరుపై నివేదిక సమర్పించాలని రిజిస్ట్రీని ఆదేశించిన ధర్మాసనం.. తదుపరి విచారణను 3 నెలలకు వాయిదా వేసింది.

మరో మిర్చి రైతు ఆత్మహత్య

- ఇటీవలే ఇద్దరి బలవన్మరణం
- ఉమ్మడి వరంగల్‌లో వరుస ఘటనలు

పుల్లయ్య (ఫైల్)

మంగపేట, డిసెంబర్ 15 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో మిర్చి రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవలే మహబూబాబాద్ జిల్లాలో ఇద్దరు రైతులు బలవన్మరణం చెందగా, మరొకరు చికిత్స పొందుతున్నారు. తాజాగా ములుగు జిల్లాలో రైతు తనువు చాలించాడు. వివరాలు ఇలా.. ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన పోకల పుల్లయ్య (50) అనే రైతు మల్లూరు అత్త చెరువు సమీపంలో తనకున్న మూడున్నర ఎకరాల్లో ఇన్నేండ్లుగా వరి సాగు చేసేవాడు. ఈ ఏడాది మిరప తోట వేశాడు. ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా మిరప తోటలోని చెట్లన్నీ చనిపోయాయి. పెట్టుబడి కోసం తీసుకొచ్చిన అప్పులు తీర్చలేనేమోనన్న బెంగతో పుల్లయ్య గురువారం సాయంత్రం తన పొలం వద్ద గడ్డి మందు తాగి పడిపోయాడు. గమనించిన చుట్టుపక్కల రైతులు.. పుల్లయ్యను బైక్‌పై ఇంటికి తీసుకొచ్చారు. అప్పటికే వాంతులు చేసుకున్న బాధితుడిని కుటుంబ సభ్యులు వైద్యం కోసం హుటాహుటిన హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పుల్లయ్య శుక్రవారం రాత్రి మరణించాడు. ఇతడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

చలిమంటలతో జరభద్రం

- శీతాకాలపు అగ్ని ప్రమాదాలపై అవగాహన
- రాష్ట్రవ్యాప్తంగా 84 చోట్ల మాక్ డ్రిల్స్

శీతాకాలపు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్ని మాపక సిబ్బంది

హైదరాబాద్, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ): ఇటీవల తరచు చోటుచేసుకుంటున్న అగ్నిప్రమాదాలపై రాష్ట్ర అగ్నిమాపకశాఖ అప్రమత్తమయ్యింది. శీతాకాలంలో చలిమంటలు, గ్యాస్ సిలిండర్ పేలుడు, గడ్డివాముల దగ్ధం వంటి ఘటనలపై రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం 84 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ నిర్వహించింది. ఫైర్ సేఫ్టీ అవగాహనలో భాగంగా పెట్రోల్ బంక్‌లు, పాఠశాలలు, కళాశాలలు, పరిశ్రమలు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్‌మాల్స్ వంటి వివిధ ప్రాంగణాల్లో ఈ అవగాహన కార్యక్రమాలు కొనసాగాయి. అగ్ని ప్రమాదాలు, విపత్తులు సంభవిస్తే 101కు డయల్ చేయాలని అధికారులు, సిబ్బంది ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కుటుంబాన్ని బలిగొన్న బెట్టింగ్

- తుపాకీతో భార్య, ఇద్దరు పిల్లలను కాల్చి సిద్దిపేట కలెక్టర్ గన్‌మెన్ సూసైడ్
- ఆర్థిక ఇబ్బందులే కారణం
- చిన్నకోడూరు మండలం రామునిపట్లలో విషాదం

ఏఆర్ కానిస్టేబుల్ నరేశ్ కుటుంబం (ఫైల్)

సిద్దిపేట, డిసెంబర్ 15 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ఆన్‌లైన్ బెట్టింగ్ ఓ కుటుంబాన్నే బలిగొన్నది. సిద్దిపేట కలెక్టర్ వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తున్న ఓ కానిస్టేబుల్ రెండేండ్లుగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి లక్షలాది రూపాయల అప్పుల పాలయ్యాడు. వాటిని తీర్చే దారిలేక తన వద్ద ఉన్న సర్వీస్ రివాల్వర్‌తో భార్య, ఇద్దరు పిల్లలను కాల్చి ఆపై తాను కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాదకర ఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామునిపట్లకు చెందిన 2013 బ్యాచ్ ఏఆర్ కానిస్టేబుల్ ఆకుల నరేశ్ ఐదేండ్లుగా సిద్దిపేట కలెక్టర్ వద్ద గన్‌మెన్‌గా పని